తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
18 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్మారక వారోత్సవాలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు



**ఖమ్మం, (జనంసాక్షి) :** విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు తుడుం ప్రవీణ్, బొడ్డు మధు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్ , శివరాం రాజగురు , సుఖీదేవ్ తపర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, లౌకికత్వం, సమానత్వం కోసం వారు చేసిన త్యాగం భారత యువతకు స్ఫూర్తి దాయకమని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యారంగంపై జరుగుతున్న దాడులు, ప్రజాస్వామ్య హక్కులపై కొనసాగుతున్న ఆంక్షల నేపథ్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆలోచనలు నేడు మరింత ప్రాసంగికంగా మారాయని చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి రాజు, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్, జిల్లా నాయకులు లోకేష్, జానీ, అశోక్, డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు కూచిపూడి నరేష్, కార్యదర్శి రావులపాటి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల రాజశేఖర్, మాజీ నాయకులు ఇంటూరి అశోక్, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షునిగా కిషోర్ శివరాం నాయక్ ఎన్నిక



**బూర్గంపహాడ్ మార్చి 17 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షునిగా మేజర్ పంచాయతీ సారపాక కు చెందిన గుగులోత్ కిశోర్ శివరాం నాయక్ ఎన్నికయ్యారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన రాష్ట్ర సర్పంచ్ల సంఘం సమావేశంలో రాష్ట్ర సంఘం బాధ్యులు ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సారపాక పంచాయతీ నుంచి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా కిషోర్నాయక్ మాట్లాడుతూ తనపై మరింత బాధ్యత పెరిగిందని, రాష్ట్ర సంఘం ఇచ్చిన ఈ పదవికి వన్నె తెచ్చేలా జిల్లాలో సర్పంచ్లు ఎదుర్కొనే సమస్య ల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తానని, ఎలాంటి సమస్య లున్నా రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని పేర్కొన్నారు. సర్పంచ్ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ ఎన్నికయ్యారు. సమావేశం అనంతరం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కిషోర్ నాయక్, ఉపాధ్యక్షుడు పూనెం కృష్ణలకు పలువురు సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు

## ఇందిరమ్మ ఇండ్లు ఉగాదికి గృహ ప్రవేశాలు చేసేలా సిద్ధం చేయండి

### కలెక్టర్ బి. చంద్ర శేఖర్





**నల్లగొండ ప్రతినిధి,జనం సాక్షి:** ఉగాది రోజున ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల ఏర్పాటుతోపాటు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులు సైతం చేయాలని కలెక్టర్ చెప్పారు.శాసనసభ్యుల సమ్మతితో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయా లన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పాఠశాల టాయిలెట్లు, గ్రామ సమాఖ్య భవనాలు ,గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలను గ్రౌండ్ చేయాలని, మొదలు పెట్టని వాటి వివరాలు సమర్పించాల న్నారు. ఏప్రిల్ 2న నిర్వహించే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో ఆయా పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల పేర్ల జాబితా రూపొందించి ఎంపిడివోలకు పంపించాలని ,అలాగే మండల జిల్లా స్థాయి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలలో చదివి వినిపిం చాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జనగణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,ఇండ్ల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని,తక్షణమే గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి సమస్యలున్న చోట కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని ఎంపిడివోల ను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఆసక్తి ఉన్న లబ్ధిదారుల పేర్లను ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభల్లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఈ పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా, విద్యుత్ ఆదా చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చూడాలి

- ప్రతి కార్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి
- అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని, ఫైల్స్, ఫర్నిచర్ క్రమ పద్ధతిలో ఉండాలని, పనికిరాని ఫర్నిచర్ ను డిస్పోజల్ చేసుకోవాలని అన్నారు. రన్నింగ్ ఫైల్స్ ను, క్లోజింగ్ ఫైల్స్ ను వేర్వేరుగా పెట్టుకోవాలని, ప్రతి ఫైలును ఈ ఆఫీసులో పంపాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో ఇన్ వార్డు , అవుట్ వార్డు రిజిస్టర్లు , పిఆర్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. హాజరు పట్టికలో సంతకం చేసిన తర్వాత సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు కదలికల రిజిస్టర్ లో సంతకం పెట్టి వెళ్లాలని అన్నారు. సిబ్బంది కార్యాలయంకు హాజరు కాకపోయి నచో తప్పనిసరిగా సెలవు దరఖాస్తు సమర్పించాలని, లేనిచో అధికారి పూర్తి బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సెక్షన్ లో పెండింగ్ పనులు ఉండకూడదని అన్నారు. ఎప్పటి కప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని, ప్రజావాణి దరఖాస్తు లను కూడ పెండింగ్ ఉంచకుండా పరిష్కరిం చాలని అన్నారు. ప్రతి కార్యాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధిగా పేస్ అటెండెన్స్ యాప్ లో హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధారాలిచ్చినా అడుగు ముందుకు పడలేదా?

- బొమ్మకల్లు ట్యాంకు ఘటనలో అధికారుల తీరుపై విలేకరుల విస్మయం
- మండల అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటి?




**మాడుగులపల్లి, మార్చి 17 ( జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో ప్రభుత్వ ఆస్తి అయిన నీటి ట్యాంకును ధ్వంసం చేసిన ఉదంతంపై అధికారుల తీరు అభాసుపాలు అవుతోంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పత్రికా విలేకరులు అన్ని రకాల సాక్ష్యాధారాలను సేకరించి, క్షేత్రస్థాయిలో ఏం జరిగిందో వివరిస్తూ పంచాయతీ కార్యదర్శికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి సమాచారం అందించారు.

మిగతా 2లో

# గుర్రంపోడులో లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**గుర్రంపోడు, మార్చి 17, (జనంసాక్షి)** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున గాలి జంగయ్య ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గుర్రంపోడు సర్పంచ్ జాల యాదయ్య , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర కీలకమని కొనియాడారు.గౌరవ అతిథిగా పాల్గొన్న గుర్రంపోడు మండల విద్యాధికారి నోముల యాదగిరి మాట్లాడుతూ.. కేవలం చదువుకే పరిమితం కాకుండా, పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి వార్షికోత్సవాలు ఎంతగానో ఉపయోగపడ తాయని తెలిపారు.సాంస్కృతిక





కార్యక్రమాల సందడి వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారి విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలకు సభికుల నుంచి విశేష స్పందన లభించింది. పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తమ పాఠశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మొదటి సంవత్సరంలోనే ఇంతటి ఆదరణ లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆధారాలిచ్చినా అడుగు ముందుకు పడలేదా?

అయినప్పటికీ, వారం రోజులు గడుస్తున్నా విచారణ ఊసే లేకపోవడం గమనార్హం

**నివేదికలు ఉన్నా చర్యలు శూన్యం!**

సాధారణంగా ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లితే తక్షణమే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి. విలేకరులు స్వయంగా బాధ్యతాయుతంగా వ్యవహరించి, జరిగిన నష్టాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించినా, ఎంపీడీవో కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. అధికారులకు ఆధారాలు కావాలా? లేక బాధ్యులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా? అని గ్రామస్థులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**పత్రికా స్వేచ్ఛను అవమానించడమేనా?**

ప్రజా సమస్యలను, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగాన్ని వెలుగులోకి తెచ్చే పత్రికా విలేకరుల సమాచారాన్ని కూడా బుట్టదాఖలు చేయడం అంటే వ్యవస్థలో జవాబుదారీతనం లోపించిందని స్పష్టమవుతోంది. ఆధారాలు సమర్పించినా స్పందించని పక్షంలో, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసేందుకు విలేకరుల సంఘాలు సిద్ధమవుతున్నాయి.తక్షణ డిమాండ్లు ఎంపీడీవో వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి ట్యాంకు ధ్వంసానికి కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొదటిసారి క్యాన్సర్ కి శస్త్రచికిత్స

పెన్ పహాడ్ మార్చి 17 (జనం సాక్షి) :

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అమ్మ హాస్పిటల్ వ్యవస్థాపకులు మండల పరిధిలోని పొట్లపహడ్ గ్రామానికి చెందిన దాచేపల్లి సుదీర్ కుమార్ తోపాటు వైద్య బృందం పట్టణంలో మొట్టమొదటిసారిగా క్యాన్సర్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి నకిరేకల్ మండలం వల్లాల గ్రామానికి చెందిన మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధ పడుతోందని సూర్యాపేటలో మన అమ్మ హాస్పిటల్ ను సంప్రదించగా డాక్టర్ నాగార్జున జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ స్కాన్ చేసి అపెండిక్స్ దగ్గర క్యాన్సర్ కణితి తయారయ్యిందని గుర్తించారని డాక్టర్ దాములూరి రాము (క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు) ఆధ్వర్యంలో 5 గంటలు పాటు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని,అది వ్యాపించిన పేగు అంచులని తొలగించి మళ్లీ ఇలయసయాకల్, అనాస్తోమోసిస్ సర్జరీ చేసి



విజయవంతంగా క్యాన్సర్ కణితిని మొత్తంగా తొలగించడం జరిగిందని తెలిపారు మొదటిసారి క్యాన్సర్ చికిత్స నిర్వహించిన డాక్టర్లను పలువురు అభినందించారు ఈ సందర్భంగా శాస్త్రచికిత్స నిర్వహించుకున్న మహిళ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ విజయవంతమైన శాస్త్ర చికిత్సలో డాక్టర్ నాగార్జున,డాక్టర్ నాగ డాలియా వెన్న, డాక్టర్ ఇందిరా ,డాక్టర్ సుధీర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..



## ఆధ్యాత్మీకతోనే మానసిక ప్రశాంతత

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**పెన్ పహాడ్ మార్చి 17 (జనం సాక్షి) :**

ఆధ్యాత్మీకతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామానిలో ఎస్సీ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మీకతను అలవర్చుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, సర్పంచ్ శోభా శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ జానిమియా, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి,దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ముహమ్మద్ అబ్దుల్ వాజిద్ మియా,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఇరాన్ పై అమెరికా చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి

**వీరనారి మల్లు స్వరాజ్యం వర్ధంతిని జయప్రదం చేద్దాం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు**

**పెన్ పహాడ్ మార్చి 17 (జనంసాక్షి) :** ఇరాన్ పై అమెరికా సమాజ్యవాదం చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నెమ్మాది మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల పై తన ఆధిపత్యాన్ని సాగించడం కొరకు ఆయుధ పట్టును పశ్చిమ దేశాల పై తన పట్టును కొనసాగించే క్రమంలో ఆయిల్ నిక్షేపాలను యదేచ్ఛగా కొల్లగొట్టేందుకు ఇరాన్ పై ఇజ్రాయెల్ ను రెచ్చగొట్టి గత 15 రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ పై భీకర యుద్ధం కొనసాగించడం వల్ల వేలాది మంది ప్రజలు, పిల్లలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడ ఇరాక్, లిబియాలపై యుద్ధం చేసి ఆ దేశ అధ్యక్షులను పట్టుకొని చంపిందనీ, వెనుజుల అద్యక్షుడు మధుకరో ను బంధించి జైలులో పెట్టారని వారు బ్రతికి బయటకు వచ్చే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నారు అదే విధంగా ఈ యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలపై తీవ్రమైన ఆర్థిక సంక్షోభం వస్తుందనీ ఆర్థిక వేత్తలు హెచ్చరికలు చేస్తున్న మోడీ ప్రభుత్వం మౌనంగా ఉంటుందని ఆయన అన్నారు ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడిందని ఆ ప్రభావం మన దేశంలో మరింతగా కొరత ఏర్పడి ప్రజలు పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగిందని విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వీరవనిత మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో విజయ్ పంక్షన్ హాల్ లో ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం... భారత్ పై ప్రభావం అనే అంశంపై పై సెమినార్ జరుగుతుందని ప్రధాన వక్తగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరుకానున్నారని తెలిపారు పట్టణంలోని ప్రముఖులు, మేధావులు, విద్యార్థులు వామ పక్ష నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు ఈ సమావేశం లో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, గుర్రం గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి గోపి రెడ్డి నందిగామ సైదులు, తదితరులు పాల్గొన్నారు...



## యాసంగి రైతు భరోసా దరఖాస్తులకు గడువు

**కొత్త పట్టాదారులకు అవకాశం**

**: మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస**

చింతకాని, మార్చి 17 (జనం సాక్షి):

యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం) కింద అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస తెలిపారు. ఇటీవల కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు తప్పనిసరిగా ఈ పథకానికి దరఖాస్తు చేయాలని ఆమె సూచించారు. దరఖాస్తు కోసం పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం ప్రతులు, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్స్ ఖాతా వివరాలు , పూర్తి చేసిన దరఖాస్తు ఫారం సమర్పించాల్సి ఉంటుంది. సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (వ్యవసాయ విస్తరణ అధికారి - ంఋూ)కు ఈ పత్రాలను అందజేయాలని తెలిపారు.రైతులు తమ దరఖాస్తులను 23-03-2026 లోపు సమర్పించుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలి

**○విద్యారంగం సమస్యలపై వెంటనే రాష్ట్రం స్పందించాలి**

**○విద్యార్థుల 9,000కోట్ల స్కాలర్షిప్ &ఫిజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**

**○ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్**



**దేవరకొండ, మార్చి 17(జనంసాక్షి)**
రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల సమస్యలపై ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



## ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**తుంగతుర్తి మార్చ్ 17 (జనంసాక్షి)**
హైదరాబాద్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై దాడి చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి బ్రాహ్మణుల పట్ల తనకు ఏమాత్రం కోప ద్వేషాలు లేవని తెలంగాణ ఉద్యమ సమయంలో బ్రాహ్మణులతో కలిసి ఉద్యమం చేసిన చరిత్ర తనకుందని వారంటే తనకు గౌరమని చెప్పిన బిజెపి ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంబాబు, కొండ రాజు, కొండ పరశురాం ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రామన్నపేట,మార్చి 17 (జనంసాక్షి):**
మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు అప్పుల బాధతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి బాలరాజు కుటుంబ సభ్యులని పరామర్శించి, వారికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు , గంజి భాస్కర్ , గోషిక కొండల్ రెడ్డి, గంజి నర్సింహ , చక్రపాణి, కొంగరి జానయ్య, పోచబోయిన నర్సింహ ,రుద్ర వెంకటేష్ ,కొంగరి రామ్ మోహన్ , గోధుమల సోమప్ప, కరేకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధాన్ని వెంటనే ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలి




**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో ఉంచుకునేందు కు అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆలోచన చేస్తున్నారని, యుద్ధాన్ని వెంటనే ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఇరాన్ పై అమెరికా యుద్ధంతో పాటు పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ సంస్థలను తన వశం చేసుకునేందుకు ట్రంప్ యుద్ధానికి తెరలే పాడన్నారు.స్వార్థపూరిత ఆలోచనలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు.నేడు జరుగుతున్న యుద్ధంలో ఎంతో మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసన తెలపాల్సిన అవసరముందని పేర్కొన్నారు. తక్షణమే పీఎం మోడీ తమ విధానంను తెలిపి ప్రపంచశాంతికై కృషి చేయాలని అన్నారు.దేశ వ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేటలో యుద్ధానికి వ్యతిరేకంగా, పెంచిన ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు రేగటి లింగయ్య, ఎండి పాషా, పొదిల వెంకటమ్మ, దేశగాని హేమలత, ఐతరాజు లింగయ్య, అయితగాని కామేష్, రెడీమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి టౌన్, మార్చి 17 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సుందరయ్య భవన్, సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ప్రకటించి అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు తప్ప పెన్షన్ల పెంపు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బంద్ పథకం, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటివి ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. పాలకులు ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు తగిన నిధులు కేటాయించి వాటన్నింటినీ అమలు చేయాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను,పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, జిట్ట అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామేల్ ఇంటిపై దాడి పిరికిపంద చర్య

**టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య**



**భువనగిరి టౌన్, మార్చి 17 (జనంసాక్షి)**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, అది పిరికిపంద చర్యగా అభివర్ణించారు టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య.మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధి ఇంటిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. గాంధీ భవన్లో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చినప్పటికీ, కొందరు మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ దాడి వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపించిన బాలయ్య, ఆయనను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి భువనగిరిలో నిరసన జ్వాలలు

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి : మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్



**భువనగిరి టౌన్, మార్చి 17 (జనం సాక్షి)** తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంపై జరిగిన దాడి ఘటనపై యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. మంగళవారం బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత సంఘాలు, కాంగ్రెస్ నాయకులు కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధి ఇంటిపై కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యే మందుల సామేల్‌పై జరిగిన ఈ ఘటన అవమానకరమని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు మతతత్వం, వర్గ విభేదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఈ దాడికి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలపై స్పష్టత ఇచ్చి క్షమాపణ చెప్పాలని, అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బాధ్యత వహించాలని కోరారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించిన ఆయన, దళిత నాయకత్వాన్ని బలహీనపర్చే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ సహా పలువురు నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని సంఘటనను తీవ్రంగా ఖండించారు.

# భక్తిశ్రద్ధలతో 'పెండ్యాల వారి పంచాంగం' ఆవిష్కరణ

## నల్లగొండ జిల్లా ప్రజలకు శుభం కలగాలని కాంక్షించిన డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**చండూరు, మార్చి 17 (జనంసాక్షి)** రాబోయే శ్రీ పరభవ నామ సంవత్సర (2026-2027) కాలగమనాన్ని తెలియజేసేలా రూపొందించిన "పెండ్యాల వారి పంచాంగాన్ని" నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు ఈరోజు జిల్లా కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. తెలుగు వారి జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని సంబంధం ఉందని, శుభకార్యాల నుండి వ్యవసాయ పనుల వరకు ప్రతి అడుగులోనూ పంచాంగం దిక్సూచిలా పనిచేస్తుందని పేర్కొన్నారు.. ప్రజలకు మేలు : పెండ్యాల వారి పంచాంగం అత్యంత ఖచ్చితత్వంతో, సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా ఉండటం అభినందనీయమని కొనియాడారు..కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,ఐశ్వర్యంతో ఉండాలని, ముఖ్యంగా రైతాంగానికి ఈ ఏడాది అత్యంత లాభదాయకంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, పలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలన వెంకట్ రెడ్డి, సిఐ దేవరకొండ



**దేవరకొండ, మార్చి 17(జనంసాక్షి)** రాబోయే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో, ఈద్గా పరిసరాలను, పార్కింగ్, ట్రాఫిక్ లపై ఏర్పాట్లను మంగళ వారం స్థానిక సీఐ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పెద్ద సంఖ్యలో ముస్లింలు పండుగ రోజున ఇక్కడికి వచ్చి సామూహిక ప్రార్ధనలు చేయనుండగా మున్సిపాలిటీ సిబ్బందితో ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీ ముద్దీన్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం కొత్త దరఖాస్తులకు

# అవకాశం కల్పించిన ప్రభుత్వం

**చింతలపాలెం(జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా (యాసంగి 2025-26) కింద కొత్త దరఖాస్తులు మరియు బ్యాంకు వివరాల అప్డేట్ కొరకు అవకాశం కల్పించింది.కావున చింతలపాలెం మండలంలోని వివిధ రెవిన్యూ గ్రామాలలో కొత్తగా (28.02.2026 తేదీ వరకు) పొలం పాస్ బుక్ పొందిన రైతు లు ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు మరియు పాత బ్యాంకు వివరములు మార్పు కొరకు వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగ లరు.కొత్తగా రైతు భరోసా నమోదు కొరకు కావాల్సిన పత్రాలు

1) రైతు భరోసా అప్లికేషన్ ఫారం
2) పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్
3) ఆధార్ కార్డు జిరాక్స్
4) బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ఈ పత్రాలను వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక నమోదు కేంద్రం నందు ఇవ్వగలరని చివరి తేదీ: 25.03.2026 అని

చింతలపాలెం మండల వ్యవసాయ అధికారి శశాంక్ తెలిపారు.



# పెరిగిన అమ్మవారి ఆదాయం

**కనగల్లు, మార్చి 18(జనంసాక్షి)** ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి వేలంపాటల ద్వారా ఆదాయం రెట్టింపు అయినట్లు కార్య నిర్వాహణాధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆలయం ఆవరణలో తలనీలాల సేకరణ, చీరలు, వడి బియ్యం సేకరించి హక్కుకై పాటలను దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు ఈ పాటల లో సికింద్రాబాద్ వాసి పొగడ్త అప్పన్న గత సంవత్సరం పాట కంటే 1 లక్ష60 వేల రూపాయలకు ఎక్కువ పాడి దక్కించు కున్నాడు, ధర్వేశిపురం గ్రామవాసి వెంకటమ్మ గత సంవత్సరం పాట కంటే 2లక్షల 10 వేల రూపాయలకు పాటలు పాడు సొంతం చేసుకున్నారు.. దీంతో అమ్మవారికి ఆదాయం పెరిగినట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ పి సుమతి, మాజీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, కార్యాలయ సిబ్బంది కుసం ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**దేవరకొండ, మార్చి 17(జనం సాక్షి )** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా సిబ్బందికి ప్రత్యేకంగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ , మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో వైద్యులు పారిశుద్ధ్య కార్మికులు మరియు మెప్మా సిబ్బందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ,పట్టణ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ,పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. పట్టణాన్ని శుభ్రంగా ఉంచే వారికి ఆరోగ్యం కాపాడటం మనందరి బాధ్యత అని అధికారులు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో కౌన్సిలర్లు హన్మంతూ సాయి చంద్ర, అంకులమ్మ, అంకకూరి సుమలత, రూప్ల నాయక్, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, గుద్దేటి సత్యం, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ విజయ, హెల్త్ సూపెర్వైసర్ సఫియా తబస్సుమ్, సిబ్బంది లతీఫ్, సంఘవి, సోనియా, అరుణ, లింగయ్య, విద్యావతి, మౌనిక, వాణి మరియు మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

## మండల పార్టీ అధ్యక్షులు, దొంగరి గోవర్ధన్




**తుంగతుర్తి మార్చి 17 (జనంసాక్షి)** ఇఫ్తార్ విందులు కేవలం ఆహారాన్ని పంచుకోవడమే కాదు దానితోపాటు ప్రేమ మరియు మతసామరస్యాన్ని పంచుకోవడమే ఇఫ్తార్ విందు ముఖ్య ఉద్దేశమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు, మంగళవారం మండల కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు, మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తా యన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు తో పాటు రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు ఉపవాస దీక్షలో అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా ప్రేమ ఆత్మీయత పెరుగుతాయని అన్నారు ఇది ఒక్క ముస్లిం సోదరులే కాకుండా ఇతర మతాలవారు కూడా పాల్గొనే గొప్ప సామాజిక సాంస్కృతిక సాంప్రదాయమని అన్నారు, ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసం ఎంతో ముఖ్యమని వారు ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరు లకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుం దని అన్నారు, ఇఫ్తార్ ఉపవాసంలో ఉండే ఆకలిని త్యాగాన్ని దాతృత్వాన్ని తెలియజేస్తుందన్నారు, ఉప వాసం ఒక కఠినమైన ఉపవాసం తర్వాత తీసుకునేదే ఇఫ్తార్ విందు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య ఆర్ఐ మణికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, తిరుమల ప్రగడ కిషన్ రావు, ప్రవీణ్ రెడ్డి, ఉప్పుల రాంబాబు, కొండరాజు, పరశు రాములు అనిల్ కాస్ట్రో లింగమల్లు, మజీద్ నూర్ కమిటీ అధ్యక్షులు ఎండి జాన్, ఉపాధ్యక్షులు ఎస్కే లాలు, యూత్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె నజీర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్, కార్యదర్శి ఎస్కే కరీం, సభ్యులు నజీర్, శాలం, సిద్ధిక్, సమీర్ , మెహబూబలి, పజులుద్దీన్, మౌజిన్ ఎస్కే అలీ సాబ్, నాయకులు ఉస్మాన్, అక్రమ్, వహీద్, అఫ్జల్, నబి, ఎస్కే జానీ మియా, యాకూబలి, షరీఫ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి హామీ ఇచ్చేదాకా దీక్ష విరమించేది లేదు

**○సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య**

**○నిరవధిక నిరాహార దీక్షలకు పెరుగుతున్న ప్రజాదరణ**



**రామన్నపేట, మార్చి 17 (జనంసాక్షి):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చేదాకా నిరవధిక దీక్షలు విరమించేది లేదని ప్రాణాలు పోయినా దీక్ష కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలోని చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంలో మండలంలోని వివిధ రంగాల సంస్థలు, ప్రజల నుండి ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంగా వివేకానంద డివైన్ మోడల్ స్కూల్, డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, మండల పాత్రికేయులు,మండల మెడికల్ షాప్స్(కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్) మండల అసోసియేషన్ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ నాయకులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,పూల బండ్ల షాప్ ల మహిళలు స్వచ్ఛందంగా నిరవధిక నిరాహార దీక్షలో శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఒకవైపు నాయకుల ఆరోగ్యం క్షీణి స్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి అధి కారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం ప్రజాపాలనలో ప్రజల కోసం పోరాటానికి మద్దతు తెలపకపోవడం విచార కరమని అన్నారు. వంద పడకల ఆస్పత్రి కొరకు ప్రజాప్రతినిధులు అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని లేని పక్షంలో రామన్నపేట మండల బంద్ కు పిలుపునిచ్చి వివిధ రంగాల ప్రజలను, మేధావులను, వివిధ రాజకీయ పార్టీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దీక్ష సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గొరిగె సోములు,వేముల సైదులు,శానగొండ రాము ఉన్నారు. మద్దతు తెలిపిన వారిలో వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్, స్కూల్ యాజమాన్యం పిట్టల మత్స్యగిరి, మండల మెడికల్ షాప్స్ యజ మాన్యం రాపోలు రమేష్,నరసింహ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యు లు మామిడి వెంకటరెడ్డి, పాల్వంచ జగత య్య,పూల బండ్ల షాప్ మహిళలు శంక రమ్మ, లక్ష్మమ్మ తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.

### క్షీణిస్తున్న నాయకుల ఆరోగ్యం

నిరవధిక దీక్షలో కూర్చున్న నాయకుల ఆరోగ్యం క్షీణిస్తుందని యాత్ర సభ్యులలో ఒకరికి బి.పి లెవెల్స్ హెచ్చుతగ్గుల అవుతున్నాయని,ఇద్దరు వ్యక్తులకు షుగర్ లెవెల్స్ తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీక్షలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, పులి భిక్షం,ఎండి రషీద్ ,బొడిగె రజిత, నీల ఐలయ్య,మునుకుంట్ల లెనిన్,పావురాల మత్స్యగిరి గంటపాక శివకుమార్ పుట్టల ఉదయ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 17 (జనం సాక్షి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం సాయంత్రం ముస్లిం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐకమత్యం తో ఇఫ్తార్ విందును ఆస్వాదించారు. అనంతరం ముస్లిం విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు మతసామరస్యానికి వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



**గుండాల, మార్చి17(జనం సాక్షి);** నాలుగు రోజుల క్రితం అదృశ్యం అయిన వ్యక్తి మంగళవారం అనుమానస్పద స్థితిలో విగత జీవిగ కనిపించాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుండాలకు చెందిన మాదాల వెంకన్న (55) కిరాణ షాపు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 14న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుండి బయటకు పోయాడు. సాయంత్రాని రాకపోవడంతో గత రెండు రోజులుగా చుట్టు పక్కల గ్రామాలు, బందువుల దగ్గర వెతికినప్పటికీ ఆచూకి లబించకపోవడంతో పోలీస్ స్టేషన్లో పిర్యాధు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం గుండాల పరిసర ప్రాంతాల్లో గాలిస్తుండగా అతని ఇంటికి సమీపంలోని ఓ మొక్కజొన్న చేనులో విగత జీవిగా కనిపించాడు, గుండాల సీఐ తీరుపతి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృ తదేహం కుళ్లిపోయి కనిపించడంతో కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగితెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసు న్నట్లు గుండాల పోలీసులు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం

**వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కార్యక్రమ ముఖ్య ఉదేశ్యం**

**అధికారులు నేరుగా గ్రామాలు వెళ్ళి విద్యుత్ సమస్యలను పరిష్కరించే వేదిక... సిఐ బాలస్వామి**



**మర్రిగూడ, మార్చ్ 17 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించి ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఇ బాలస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా బాట కార్యక్రమం అధికారులు నేరుగా గ్రామాలు వెళ్ళి విద్యుత్ సమస్యలను పరిష్కరించే వేదిక అని అన్నారు.తక్కువ వోల్టేజ్, లూజ్ వైర్లు, బిల్లింగ్ సమస్యలు, మరియు ట్రాన్స్ఫార్మర్ల లోపాలను అక్కడికక్కడే (రాజూనీబి) లో పరిష్కరించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. లోడ్ బ్యాలెన్సింగ్, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, మరియు అగ్రికల్చర్ సర్వీసుల సమస్యలను పరిష్కరిస్తారు అని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు, డిజిటల్ చెల్లింపులు, మరియు సురక్షితమైన విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. వినియోగ దారుల సమస్యలను తెలుసుకుని, నాణ్యమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు హామీ ఇస్తారు అని తరచుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయే ఫీడర్లను గుర్తించి, వాటి మరమ్మతులు చేపడతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి వెంకటేశం, డిఈ బాల్యా నాయక్, ఏడి సాగర్ రెడ్డి, ఏఈ సందీప్, ఫోర్ మెన్ రవికుమార్ మరియు మర్రిగూడ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలి

**❑ప్రాథమిక పాఠశాల అభివృద్ధి నా బాధ్యత**

**❑మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి**



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అందించి వారిని తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యమని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 25 వ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలను 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన తరగతి గదులను అన్నిటిని పరిశీలించి, కొత్తగా నిర్మించిన తరగతి గదులకు సంబంధించి కాంట్రాక్టర్ తో మిగిలిన పనులను పూర్తి చేసే విధంగా చూస్తానని, పాత బిల్డింగ్ ని కూలగొట్టడానికి కూడా తానే అధికారులతో మాట్లాడతానని, విద్యార్థులకు సంబంధించిన మౌలిక సదుపాయాల విషయంలో తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని, రాబోయే అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, మధ్యాహ్న భోజన విషయంలో విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 వార్డు కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి స్కూల్ పర్యవేక్షణకు రావడం సంతోషమని, మౌలిక సదుపాయాల విషయంలో తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషి చేస్తామని, ఈ అకాడమీ ఇయర్ నుండి విద్యార్థులకు స్కూల్ డ్రెస్ తో పాటు టై, బెల్ట్, షూస్ కూడా ప్రభుత్వం ఇవ్వనున్నదని, వచ్చిన అతిథులను వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు కోఆర్డినేటర్ సులువ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఎన్. సీత, జై. సత్యనారాయణ, వి. రాణి తదితరులు పాల్గొన్నారు.

# పల్లేటి ఎల్లయ్యకు ఘనమైన నివాళులు



**కనగల్లు, మార్చి 17 (జనంసాక్షి)** కేతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పల్లేటి ఎల్లయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీపీ మేకల కిషోర్ అన్నారు. అనారోగ్యంతో సోమవారం మృతి చెందిన ఎల్లయ్యకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఎర్రజెండా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెల్లవాయి ఉమ్మడి గ్రామపంచాయతీ తో పాటు కేతపల్లి గ్రామం పరిసర ప్రాంతాలలో పార్టీ బలోపేతం కోసం తన కుటుంబాన్ని సైతం కాదని పార్టీకే తన సేవలను అంకితం చేశారని గుర్తు చేశారు. ఎల్లయ్య లేని లోటు పార్టీకి గ్రామానికి లేకుండా తన సేవలను స్మరించుకుంటూ పార్టీ పక్షాన కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఎల్లయ్య శోభయాత్ర లో ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొని ఎల్లయ్య సేవలను స్మరించుకుంటూ పాట రూపంలో పాడారు.పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను కడసారి చివరి చూపు చూసి శోకసముద్రము లో మునిగారు.

## హిందూ ధర్మ అవమానం అంటూ రోడ్డెక్కిన అర్చకులు

**భువనగిరి టౌన్, మార్చి 17 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లాలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి వినాయక చౌరస్తా వద్ద నిరసన ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ గాంధీభవన్లో నిర్వహించిన సభలో బ్రాహ్మణులు, అర్చకులు మరియు హిందూ ధర్మంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అర్చకులు, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జోషి పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులుగా ఉన్న వారు అన్ని కులాలు, మతాలను సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు సమాజాన్ని బాధించాయని, యావత్ హిందూ సమాజం దీనిని తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.శాసనసభ్యుడు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రేపు జరగబోయే ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ నిరసనలో అర్చకులు, వివిధ హిందూ సంస్థల నాయకులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చండూరులో బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడి కేవలం గొడవ కాదు..

- అది పక్కా ప్రణాళికతో జరిగిన హత్యాయత్నం..
- నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి ..
- బిజెపి రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి ధ్వజం
- పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన బంద్





**చండూరు, మార్చి 17 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా చండూరులో బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడి కేవలం గొడవ కాదు, అది పక్కా ప్రణాళికతో జరిగిన హత్యాయత్నం' అని బిజెపి రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు తమ గుండాలను ఉసిగొల్పి, మారణాయుధాలతో బిజెపి శ్రేణులపై పడి పశు వులకన్నా హీనంగా కొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించిన మనోహర్ రెడ్డి, అక్కడ పరిస్థితిని వివరించారు.ఒకే ఘటనలో ఆరుగురు కార్యకర్తలు ఇంత తీవ్రంగా గాయపడటం జిల్లా చరిత్రలో ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. దాడిలో కార్యకర్తలకు తలలు పగిలాయని, పళ్లు రాలిపోయాయని, చేతులు విరిగాయని తెలిపారు. ఒక కార్యకర్తకు తీవ్రమైన అంతర్గత గాయాల వల్ల వాంతులు అవుతున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై మనోహర్ రెడ్డి నిప్పులు చెరిగారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతోందని, బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయని ఎద్దేవా చేశారు.గత ఎన్నికల సమయంలో లారీలకు లారీలు మద్యం దించి, ఇల్లిల్లూ పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది అని ఆరోపించారు. ఇప్పుడు కూడా కార్యకర్తలకు విచ్చలవిడిగా మద్యం తాగించి, మారణాయుధాలు ఇచ్చి దాడులకు పురికొల్పారని విమర్శించారు. పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి తొత్తులుగా మారిందని ఆయన ఆరోపించారు.పోలీసు స్టేషన్లు కాంగ్రెస్ గుండాలకు 'అతిథి గృహాలు' ( గెస్ట్ హౌస్) లా మారాయని, నిందితులకు పోలీసులు అతిథి మర్యాదలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడులు చేసిన వారిపై కఠినమైన సెక్షన్లు పెట్టకుండా, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు.దాడికి నిరసనగా బిజెపి పిలుపునిచ్చిన చండూరు బంద్ కు ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేశారని తెలిపారు. గుర్తించిన 16 మంది నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.నిందితులపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలి.ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను, మద్యం సరఫరా చేసిన వారిని బయటపెట్టాలి.ఈ ఘటనపై ఇప్పటికే కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర డి.జి.పి, ఎస్పీలతో మాట్లాడారని, ఒకవేళ నేరస్తులపై సెక్షన్ 307 కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.చండూరులో రౌడీ రాజ్యాం నడుస్తోంది. అభివృద్ధి చేతకాని కాంగ్రెస్ నాయకులు దాడులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు. కానీ బిజెపి కార్యకర్తలు తలవంచరు, న్యాయం జరిగే వరకు పోరాటం ఆపరు" అని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, కార్పొరేటర్ వంగూరు రాఖీ, ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, నల్గొండ టౌన్ అధ్యక్షుడు మిర్యాల వెంకన్న, అన్నపర్తి యాదగిరి, మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, రావిరాల శ్రీను, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## నందిని సిద్ధారెడ్డికి తెస్సా శుభాకాంక్షలు

**దేవరకొండ, మార్చి 17(జనంసాక్షి)**
తెలంగాణ సాహిత్యం తో మలిదశ ఉద్యమ కాలంలో.. నాగేటి సాల్లల్ల నా తెలంగాణ...అనే పాటతో స్ఫూర్తి నివ్వడమే కాకుండా ప్రత్యేక తెలం గాణ ఆవశ్య కత ని పాటలు మరియు కవితల రూపానా చైతన్యం కల్గిం చిన కవి రచయిత తెలంగాణ రాష్ట్ర మొదటి సాహిత్య అకాడమి చైర్మన్ నందిని సిద్దార్ధ రెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు దక్కడం హర్షిం చ దగినదిగా ప్రశంశి స్తూ తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక అని తెస్సా అధ్యక్షులు పర్చా వాసుదేవరావు ఒక నందిని సిద్దార్ధ రెడ్డి తెలిపారు. అనిమేషా కావ్యానికి ఈ జాతీయ పురస్కారం దక్కడం తెస్సా కవులు అభినందిచారు. పత్రికా ముఖంగా సిద్దార్ధరెడ్డి కి శు భాకాంక్షలు తెలిపారు.ఈ ప్రకటనలో పర్చ వాసుదేవారావుతో బాటు ప్రధాన కార్యదర్శి ఉడుత సలెశ్వర్ యాదవ్, యం. డి. రంజాన్ బేగ్, అడపాల శేఖర్ రెడ్డి,బొడ్డు వెంకటరమణ,గడ్డం బిక్ష్మయ్య, బిక్కుమాళ్ళ లక్ష్మినారాయణ, జీవ టైగర్,మెరుగు శ్రీను, రాజశేకర్, ఉడుత వెంకట్రావు, వస్కులరాజు పులికంటి భాస్కర్ చింతపల్లి చెన్నయ్య తదితర కవులు రచయితలు తెస్సా తరఫున అభినందించారు.

### నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన రమేష్ స్కై స్కూల్ విద్యార్థిని

**పెనుబల్లి,మార్చి 17( జనంసాక్షి)**



ఈనెల మార్చ్ 17 న విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పెనుబల్లి పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ విద్యార్థిని టి అశ్విత ఉత్తమ ర్యాంకును సాధించి సీటు సంపాదించింది. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి పేరు సంపాదించిన అశ్వితను పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, పాఠశాల కరస్పాండెంట్ లలితా భవాని, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## మహిళ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తాం:జివి.రమేష్

**నల్లగొండ ప్రతినిధి జనంసాక్షి :**



మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తా మని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలను టీకాలను సకాలంలో మారుమూల గ్రామాల్లో ఉన్న పశువులకు వేయాలని అన్నారు. ప్రస్తుతం ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఆత్మీయంగా సత్కరించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ సుజాత ట్రెజరర్ నాగరాజు సభ్యులు అనిత లక్ష్మణరావు సైదులు నాయక్ జీవన్ ఎల్లేష్ నవీన్ అనిత లక్ష్మణరావు నిర్మల శ్రావ్య జ్యోతి లత రాధిక శివ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు ఇంటి పై దాడికి బీజేపీ క్షమాపణ చెప్పాలి ఎర్ర కృష్ణ జాంభవ్

**దేవరకొండ, మార్చి (జనంసాక్షి)**
తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శ్యామయేల్ ఇంటి పై దాడికి బీజేపీ క్షమాపణ చెప్పాలని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ డిమాండ్ చేశారు. ఎస్సి సెల్ రాష్ట్ర చైర్మన్ గా పదవిబాధ్యతలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కావాంపల్లి సత్యనారాయణ సభలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శ్యామయేల్ మాట్లాడిన మాటలను అపార్థం, వక్రీకరణ చేసుకొని మనువాద పార్టీలు, నాయకులు వారి ఇంటిపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దుశించిన వారి పై కఠిన చర్యలు తీసుకోని,వారికీ క్షమాపణలు తెలియజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ, బీజేవైఎం నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తామని సందర్భంగా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రభుత్వాన్ని బద్నామ్ చెయ్యాలని చూస్తున్న బిజెపి నాయకులకు అదేవిధంగా బీజేవైఎం నాయకులు రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో కచ్చితంగా శిక్ష తప్పని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి చర్యలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వారిపై క్రమశిక్షణ చైర్యలు తీసుకోని వారిని పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

## చండూర్ కు సాగు త్రాగునీరు అందించాలని చండూరు తహసిల్దార్ కు వినతి



**చండూరు మార్చ్ 17 (జనంసాక్షి)**
ఎదుల రిజర్వాయర్ నుండి డిండి కల్వకు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటి సరఫరా చేయాలని ఈఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ఆదేశానుసారం మంగళవారం చండూరు తహసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలానికి డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఎన్నో ఏళు గా ప్రజలకు త్రాగు, సాగునీటిని అందిస్తామని ప్రభుత్వాలు చెబుతూ వస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దీనికోసం చర్లగూడెం తో పాటు పలు రిజర్వాయర్లను 30 టీఎంసీల నీటిని నింపడానికి నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఎదుల రిజర్వాయర్కు అటు నుంచి ఒకవైపు పట్టెం రిజర్వాయర్కు మరోవైపు డిండి కాలువకు నీటిని సరఫరా చేయాలని నిర్ణయించింది. నార్లాపూర్ నుంచి వర్షాకాలంలో రోజుకు రెండు టీఎంసీల వరద నీటిని ఎదుల రిజర్వాయర్కు తరలిస్తారు. అక్కడ నుండి అర టీఎంసీ నీటిని డిండికాల్లోకి మరో టీఎంసీ నర నీటిని పట్టం రిజర్వాయర్కు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రెండు వైపులా నీటిని ఎదులా రిజర్వాయర్ లోని 436 మీటర్ల ఎత్తు నుంచి సరఫరా చేయాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల మహబూబ్నగర్ జిల్లాకు చెందిన నీటి పరుదల ఇంజనీర్లు 436 మీటర్ల ఎత్తు వద్ద నుంచి పట్టెం రిజర్వాయర్కు నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారని,పైగా ఆరు మోటర్ పంపులకు బదులు రెండు టీఎంసీలు తీసుకునే విధంగా ఎనిమిది మోటార్లతో పాటు అదనంగా మరో మోటార్ను బిగించారని అన్నారు. అంటే దీని ద్వారా ఏకంగా రోజుకు రెండు టీఎంసీలకు పైగా నీటిని తీసుకునే అవకాశాన్ని కల్పించారు.డిండి కాలువలకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకోవాలని తప్పుడు పద్ధతిలో నిర్ణయించి ఈఎన్సికి సిఫారసు చేసి సంతకాలు చేయించారని తెలిపారు. ఇంజనీర్ల ద్వంద నీతి నిర్ణయంతో డిండి కాలువకు కృష్ణా జలాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు అర టీఎంసీ నీటి కి బదులు కేవలం 1500 క్యూసెక్కుల నీటిని మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఒకవైపు 436 మీటర్ల ఎత్తు నుంచి పట్టెం రిజర్వాయర్కు నీటి సరఫరా అవుతుంటే, ఎదులా రిజర్వాయర్ నిండే అవకాశం ఉండదని అన్నారు. దీనివల్ల రిజర్వాయర్ నీటిమట్టం 440 మీటర్ల ఎత్తుకు వచ్చే అవకాశం ఉండదు కేవలం మత్తడి నీటితో డిండి కాల్వకు నీరు వస్తుంది. 30 టీఎంసీల కోసం మునుగోడు దేవరకొండ ప్రాంతాలలోని రిజర్వాయర్లు చెరువులను నింపడానికి పనులు జరుగుతుండగా వచ్చే నీరు మాత్రం కేవలం నాలుగైదు టీఎంసీలకే పరిమితం అయ్యే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు త్రాగు సాగునీరు వచ్చే అవకాశం లేకుండా తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది కావున దయచేసి ఏదుల రిజర్వాయర్ నుంచి ఇరువైపులా 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేసి ప్రజలను కరువు, కాటకాలు, ఫ్లోరోసిస్ బాధితులతో నిండి పోయిన ఈ ప్రాంతానికి కృష్ణా జలాలను వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చెడుబుద్ధి రమేష్, ఇరిగి నాగరాజు, తోటి ప్రశాంత్, పోలే లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్య ఆత్మహత్య గల కారకులను కఠినంగా శిక్షించాలి

**మధిర, మార్చి 17 (జనంసాక్షి):**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన శ్రీవిద్య ఆత్మహత్య ఘటనకు సంబంధించిన కారకులను కఠినంగా శిక్షించాలని మున్నూరు కాపు మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం తన నివాసంలో మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన పెద్దమళ్ళ కృష్ణ బాబు, అంజమ్మ దంపతులు కుమార్తె శ్రీవిద్య వరంగల్ కేయూ లో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, సెకండ్ ఇయర్ చదువుతున్నదని, శ్రీవిద్యను కేయూ యూనివర్సిటీ హాస్టల్ నందు తన తోటి విద్యార్థులు ఆరుగురు బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ రమ్య, కీర్తి , స్రవంతి కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ హరిణి, అంజన, శ్రీజ ఈ ఆరుగురు వేధింపులకు గురి చేయటంతో శ్రీవిద్య ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. అనేక రకాల అభియోగాలు మోపి తనును ర్యాగింగ్ చేసిన తన తోటి సీనియర్ విద్యార్థులను వారు చేసినటువంటి అన్యాయాన్ని ఖండిస్తూ కేయూ యూనివర్సిటీ విద్యాలయ డైరెక్టర్ని ప్రిన్సిపాల్ పై , ఆత్మహత్యకు గల కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆళ్ల కృష్ణ పసుపులేటి నాగేశ్వర రావు దేవిశెట్టి కృష్ణ రామ శెట్టి నాగేశ్వరరావు దనిశెట్టి భాస్కరరావు నీలం వెంకటేశ్వర్లు పూసపాటి ఉమా వీరంశెట్టి కాళేశ్వరరావు మంచాల రమణ పగడాల శివ శంకర్ శంకర్ శెట్టి కోటి బోనకల్లు మండలం అధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాసరావు గుర్రం సురేష్ ఎర్రిపాలెం మండల అధ్యక్షులు కామిశెట్టి శ్రీనివాసరావు నీలం రవి ఇంకా ఉప్పాల చంద్రమౌళి పసుపులేటి వెంకటనారాయణ చలమాల శ్రీనివాసరావు నల్గొండ నరసింహారావు సిధాకృష్ణ చెన్నం స్వామి బియ్యవరం కృష్ణారావు ఎగిటీల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.









## సమస్యలపై అఖిలపక్షం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**చంద్రుగొండ, మార్చి 17( జనంసాక్షి):**
పలు సమస్యలపై అఖిలపక్షం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చంద్రుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ సంధ్యారాణికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం రైతు సంఘం అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ మాట్లాడుతూ వెంగళరావు సాగర్ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువలో మరమ్మత్తులు పూడికలు తీసి గళ్ళు పూడ్చాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కాలువ డిజైన్ మార్చవద్దని యధావిధిగా ఉంచాలని మెరక భూములకు కొత్తగా ఆయకట్టు భూములకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న ఎస్సి, బీసీఓసీ ఎస్టీ సాదా బైనామా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో భూములకు సాగునీరు అందించే విధంగా డిజైన్లు చేపట్టాలని, కాలువలు నిర్మించేటప్పుడు భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు 30 లక్షలు ఇవ్వాలని అఖిలపక్ష రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాపల మడుగు వెంకటేశ్వర్లు రవీందర్ రెడ్డి లాలు కిలారి ప్రసాద్ బాలు సున్నం శోభన్ పోడియం శేఖర్ బేతి సోమయ్య కృష్ణార్జున ఓట్లు వేణు మోహన్ రావు పోడియం శేఖర్ బోడెం సత్యనారాయణ గోపాలకృష్ణ సిద్ధిని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# “సర్వేంద్రియానం నయనం ప్రధానం”

### నిరుపేద వృద్ధురాలికి కంటి చూపు ప్రసాదించిన పల్లా కిరణ్

### - సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించి మానవత్వాన్ని చాటిన సేవాభావి

**ఖమ్మం, మార్చి 17, (జనంసాక్షి) :**
“సర్వేంద్రియానం నయనం ప్రధానం” అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం నగరానికి చెందిన సేవాభావి పల్లా కిరణ్ మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. వృద్ధాప్యం కారణంగా కంటిచూపు కోల్పోయిన నిరుపేద అనాధ వృద్ధురాలికి స్వంత ఖర్చులతో కంటి శస్త్రచికిత్స చేయించి ఆమెకు మళ్లీ చూపు ప్రసాదించారు. ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ వృద్ధుల ఆశ్రమంలో నివసిస్తున్న నిరుపేద అనాధ వృద్ధురాలు మంగా కృష్ణకుమారి ఇటీవల నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ పరీక్షల్లో ఆమెకు తక్షణమే కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. తనకు అంటూ ఎవరూ లేని ఆ వృద్ధురాలు సహాయం కోసం పల్లా కిరణ్ను ఆశ్రయించగా, మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన వెంటనే ముందుకొచ్చి ఖమ్మంలోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్లో నిపుణులైన వైద్యులతో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయించడమే కాకుండా, స్వంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించారు. అంతేకాకుండా ఆమెకు ఉచితంగా కళ్లజోళ్లు, అవసరమైన మందులు మరియు ఐ డ్రాప్స్ కూడా అందజేశారు. దీంతో ఆ వృద్ధురాలు తిరిగి కంటిచూపు పొందుతూ ఆనందభాష్పాలతో పల్లా కిరణ్కు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా పలువురు సామాజిక సేవకులు, స్థానికులు పల్లా కిరణ్ సేవా స్ఫూర్తిని అభినందించారు.

**- సేవా కార్యక్రమాల్లో ముందుండే పల్లా కిరణ్**

గత 20 సంవత్సరాలుగా పల్లా కిరణ్ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుంటు న్నారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉచిత మెగా



వైద్య శిబిరాలు నిర్వహించడం, కరోనా సమయంలో 3000 మందికి మామిడి కాయ పచ్చడి పంపిణీ, ప్రైవేట్ టీచర్లు మరియు పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వరదల సమయంలో బాధితులకు ఆహారం, త్రాగునీరు, నిత్యావసర వస్తువులు, బట్టలు పంపిణీ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాధ బాల బాలికలు మరియు యువతకు అనేక విధాలుగా అండగా నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్

**దమ్మపేట మార్చి 17(జనం సాక్షి):**
దమ్మపేట మండలం గొర్రె గుట్ట గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి,కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరారు.అనంతరం వేదపండితుల ఆశీస్సులు తీసుకొని కళ్యాణ మహోత్సవం తిలకించారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రసాద్,కాసాని నాగప్రసాద్, మంగేశ్వరరావు,దమ్మపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గొందిగూడెం పాఠశాలలో కంటి, దంత వైద్య శిబిరం

**మణుగూరు, మార్చి 17(జనం సాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఏహెచ్ఎస్ గొందిగూడెం పాఠశాలలో కంటి దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సునీల్ మజ్నేకర్ జనరల్ వైద్యం డాక్టర్ గౌరీ ప్రసాద్ దంత వైద్యం ,ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 347 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో ఆరుగురు విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమని, ఒక విద్యార్థికి మెల్లకన్ను ఉండటం వలన అతనికి సర్జరీ చేయాలని, 14 మంది విద్యార్థులు కండ్ల కలకతో బాధపడుతున్నారని నిర్ధారించడం జరిగింది. ఇద్దరు విద్యార్థులకు దంత సమస్యలతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. సాధారణ జబ్బులు పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన ఔషధాలు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సునీల్ మజినేకర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు,ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ సాయి,ఏ హెచ్ ఎస్ హెడ్మాస్టర్ ఎల్.రామారావు, ఏపీఎస్ హెడ్మాస్టర్ టి. నాగేశ్వరరావు,ఏఎన్ఎం లు ఎస్ శిరీష,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కాంపిటేషన్

**మణుగూరు, మార్చి17(జనం సాక్షి):**
దేశ అభివృద్ధికి సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత మేలుకోవాలని సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు అన్నారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన “వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కాంపిటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవబడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ సమస్యలు 2047 నాటికి దేశం ఎలా ఉండాలనే అంశంపై చర్చించేందుకు విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ వేదికలను నిర్వహిస్తున్నారు.అనగా (1947- 2047) స్వాతంత్ర్యం వచ్చి 2047 కి 100 సంవత్సరాలు పూర్తవుతోంది. అప్పటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.విక్షిత్ భారత్ కార్యక్రమంలో యువతను క్రియాశీలకంగా భాగస్వామ్యం చేయడానికి డిజిటల్ ప్లాట్ఫారమ్ , మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి. ఇది ఒక వన్-స్టాప్ డిజిటల్ ప్లాట్ఫారమ్, ఇక్కడ వారు ప్రభుత్వ కార్యక్రమాలు వాలంటీర్ అవకాశాల గురించి తెలుసుకోవచ్చు. పాఠశాలలు కళాశాలలు స్థానిక యువజన సంఘాల్లో ప్రతిభావంతులైన యువకులు ఆలోచనలు అందులో పాలు పంచుకోవచ్చు. 2047 నాటికి దేశం ఎలా ఉండాలో యువత తమ ఆలోచనలను నేరుగా ప్రభుత్వానికి పంపవచ్చు. “నేను నా దేశం కోసం ఏం చేయగలను?” అనే ఆలోచన మనందరిలో ఉండాలి .క్షేత్రస్థాయిలో మార్పు తెచ్చే కార్యక్రమాలను యువత ముందుండి నడిపించాలి. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ అక్షరాస్యత నేర్పించడం.పర్యావరణం చెట్లు నాటడం లేదా స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనడం.సామాజిక సేవ స్థానిక సమస్యల పరిష్కారానికి ‘యూత్ క్లబ్‌ల’ ద్వారా కృషి చేయడం. క్రియేటివ్ పోటీలు రీల్స్ షార్ట్ ఫిలిమ్స్, పోస్టర్ మేకింగ్ మీమ్స్ ద్వారా విక్షిత్ భారత్ సందేశాన్ని ప్రచారం చేయాలి. సృజనాత్మకంగా ఆలోచించే యువతకు ఇది మంచి అవకాశం. ఇలాంటి కార్యక్రమాలు చేయటం వల్ల గుర్తింపుతో పాటు డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదా ఉత్తమ ఐడియాలు ఇచ్చిన వారికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా చేయడం జరుగుతోంది. యువత దేశం కోసం ఒక అడుగు ముందుకు వేయాలి అప్పుడే అభివృద్ధి సాధ్యం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, జిల్లా ఎన్ సి సి కోఆర్డినేటర్లు వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం కాంగ్రెస్ పార్టీ నిరసన

నూతనకల్ మార్చి17( జనంసాక్షి )

తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన ఘటనను ఖండిస్తూ మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు ఆధ్వర్యంలో ఆందోళన చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం తెలియజేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేయడం ద్వారా బీజేపీ నాయకులు అసహనాన్ని బయటపెట్టారని ఆరోపించారు ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పూర్తి బాధ్యత వహించి దళిత సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అలాగే దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షుడు కారింగుల రాజు, అలాగే కృష్ణ, ప్రశాంత్, గణేష్, బద్రి, క్రాంతి, పాల్వాయి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరులో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

మధిర, మార్చి 17 (జనంసాక్షి)



ఇల్లూరు గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి గారి ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు గాలి కుంటు ఇతర వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పశు వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పశువుల ఆరోగ్య రక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల వల్ల పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఉచిత టీకా సౌకర్యాన్ని ప్రతి ఒక్క పాడి రైతు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,పశువుల డాక్టర్ లక్ష్మణ్ గారు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి ఆకుల గాంధీ డిమాండ్

ఖమ్మం టౌన్ (జనంసాక్షి)



కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థిని శ్రీవిద్య ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బలిగల పాడు వాస్తవ్యులు రంగిశెట్టి (పెద్దమళ్ల) కృష్ణబాబు-అంజమ్మ దంపతుల కూతురు శ్రీవిద్య కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ రెండవ సంవత్సరం చదువుతుండగా, తోటి విద్యార్థినుల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న కూతురిని కోల్పోయి పుట్టెడు దుఃఖంతో ఉన్న శ్రీవిద్య తల్లిదండ్రులు కృష్ణబాబు-అంజమ్మలకు గాంధీ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. తన సహచర విద్యార్థినులు రమ్య, కీర్తి, స్రవంతి, హరిణి, అంజన, శ్రీజలు ప్రతినిత్యం వేధింపులకు (ర్యాగింగ్) గురిచేయడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆస్పత్రిలో శ్రీవిద్య వాంగ్మూలం ఇవ్వడం జరిగిందని గాంధీ పేర్కొన్నారు. ఆమె అకాల మరణం తీవ్ర బాధాకరమని,తల్లిదండ్రుల కడుపుకోత పూడ్చలేనిదని గాంధీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ర్యాగింగ్ భూతాన్ని చట్టబద్ధంగా నిషేధించినప్పటికీ, దానిని అరికట్టడంలో ఘోరంగా విఫలమైన సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తదితరులపై తగు చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన విద్యార్థినులపై వెంటనే కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చక్కని భవిష్యత్తు ఉన్న కన్న కూతురి ని కోల్పోయిన తల్లిదండ్రులకు సముచితమైన నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని,ఇక ముందు విద్యార్థుల ఆత్మహత్యలు చోటు చేసుకోకుండా ర్యాగింగ్ భూతాన్ని పూర్తిగా అరికట్టాలని ఆకుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తెలుగుదేశం పార్టీకి గంజి నారాయణ సేవలు చిరస్మరణీయం

### నారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర, మార్చి 17 (జనంసాక్షి) :



గంజి నారాయణ తెలుగుదేశం పార్టీకి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. మధిర పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ తెలుగు రైతు సంఘం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గంజి నారాయణ సోమవారం రాత్రి మృతి చెందారు. నారాయణ మృతి వార్త తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,మధిర పట్టణ కాంగ్రెస్ నేతలతో కలిసి నారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గంజి నారాయణ తన జీవితమంతా కార్మికులు, రైతులు,పేద ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి,విలువలను కాపాడుతూ ముందుకు నడిపించిన నేత గంజి నారాయణ అని పేర్కొన్నారు. ఆయన మరణం బాధాకరమని అయన ఆత్మకు శాంతి కోరుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ బలారి సత్యనారాయణ రెడ్డి, నిడమానూరు వంశీ కృష్ణ,పులిబండ్ల చిట్టిబాబు, మువ్వ వెంకయ్య బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మధిర, మార్చి 17 (జనంసాక్షి):

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చకుండా సామాన్య ప్రజలను మోసం చేస్తూ బూటకపు హామీలతో పరిపాలన కొనసాగిస్తుందని, మోసపూరిత హామీలతో ప్రజల్ని మోసం చేయడాన్ని నిరసిస్తూ మధిర తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఇచ్చిన హామీల్లో భాగంగా వృద్ధాప్య వితంతు పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచాలని, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అదేవిధంగా ఉచిత కరెంటు ఇవ్వాలని, గ్యాస్ సబ్సిడీ ఎకౌంట్లో వెంటనే వేయాలని, ఆడపిల్లల పెళ్ళికానుక తులం బంగారం హామీ అమలు చేయాలని, మహిళలకు 2500 నిరుద్యోగులకు 2000 రూపాయలు వెంటనే విడుదల చేయాలనీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ సూచనతో తల్లాడ తహసీల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మధిర మండల, పట్టణ అధ్యక్షులు గద్దం శ్రీహరి చౌదరి,శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, చక్రవర్తుల వరదరాజన్, బొడ్డు రమేష్, దోర్నాల రవీంద్ర, భాను ప్రసాద్, దోర్నాల దినకర్, ఆదాం, పి కిషన్ రాజు, గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..



## కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా త్రివేణి

ఖమ్మం, (జనంసాక్షి) :

రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ ముమ్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఖమ్మం, మార్చి 17, (జనంసాక్షి) :






స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తమ మిత్రులకు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు ఖర్జూరాలు,పండ్లు, సేమియాలు అందించి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు. మతసామరస్యానికి ప్రతీకగా పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులు రంజాన్ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచమంతటా మతసామరస్యాన్ని చాటుతూ రంజాన్ వేడుకలను నిర్వహించి తోటి మానవుల పట్ల తమ ఆదరాభిమానాలను ప్రదర్శించే పండుగ రంజాన్ పర్వదినం అని పేర్కొన్నారు. కఠోర ఉపవాసాన్ని ఆచరించి చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురాన్ మత గ్రంథం దివి నుంచి భూమికి చేరిన పవిత్ర మాసం అని తెలియజేశారు. ఓర్పు,సహనం, త్యాగనిరతి,పరోపకారం,దానధర్మ భావనలు రంజాన్ పర్వదినం మనకి అందరికీ సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.